Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1] AMARAVATI, MONDAY, 14th FEBRUARY, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 14th March, 2022.

## L. A. Bill No. 1 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PUBLIC EMPLOYMENT (REGULATION OF AGE OF SUPERANNUATION) ACT, 1984.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-Third Year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation} (Amendment) Act, 2022. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force on the 1st January 2022.

**2.** In the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984, (hereinafter referred to as the principal Act), in section 3,- Amendment of Section 3. Act 23 of 1984

(1) in sub-section(l), for the words "sixty years" the words "sixty two years" shall be substituted.

(2) in sub-section (2), for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

(3) in sub-section (3),-

(a) for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

(b) in Explanation-II, for words "sixty years", the words "sixty two years" shall be substituted.

(4) in sub-section(4),-

(a) in clause (a), for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

(b) in clause (b), for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

Amendment of section 3A.

**3.** In the Principal Act, in section 3A, in sub-section (2),-

(1) for the words "fifty eight years", the words "sixty one years" shall be, substituted.

(2) for the words "sixty years" wherever it occurs, the words "sixty two years" shall be substituted.

Repeal of Ordinance No. 1 of 2022.

**4.** (1) The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Ordinance, 2022 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The age of superannuation of Government employees has been prescribed as 55 years vide the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984. For the Last Grade Service employees, the age of superannuation has been fixed as 60 years.

The Principal Act has been further amended during the year 2014 enhancing the age of superannuation from 58 years to 60 years to the State Government employees etc., w.e.f 02.06.2014 vide the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Act, 2014 (Act No.4 of 2014);

There has been significant improvement in the average life expectancy compared to that in 2014. As per the world Health Organization, the global average life expectancy in 2019 around 73 years and the average Indian lived up to 70 years. There has been improved health conditions in general also;

It is considered that in order to utilize the experience and expertise of the senior employees and considering the increased life expectancy and improved health conditions in general, proposed to enhance the current age of superannuation of 60 years to 62 years to all the State Government employees covered under the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984 and to give effect to the decision from 01.01.2022. In order to give effect to the above, it is necessary to promulgate an ordinance.

Clause 2 of the Bill seeks to give effect to the above decision.

Clause 3 of the Biii is necessitated as consequence to the amendment of the Clause 3A(2) by the State of Telangana in the- 1984 Act (in application to Telangana) by Act No.3 of 2021 which came into force w.e.f. 30.03.2021.

The subject matter needs immediate action in view of the fact that if necessary amendments to the Statute are not immediately affected, the tenure and the retirement dates of the serving public, servants would be affected. In view of the existing conditions arising from the upsurge of covid in the immediate past, and the legislature of the State is not in session, the above stated circumstances require immediate action.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984(Act No. 23 of 1984) suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) (A.P. Ordinance No.1 of 2022) was promulgated by the Governor on the 30th January,2022 which was published in Andhra Pradesh Gazette dated 31st January, 2022.

The Bill seeks to replace the said Ordinance and it give effect to the above decision.

**BUGGANA RAJENDRANATH,**
MINISTER FOR FINANCE, PLANNING,
COMMERCIAL TAXES AND
LEGISLATIVE AFFAIRS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH,**
MINISTER FOR FINANCE, PLANNING,
COMMERCIAL TAXES AND
LEGISLATIVE AFFAIRS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, మార్చి నెల, 14వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 1వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2022 జనవరి 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

3వ పరిచ్ఛేదమునకు సవరణ. 1984లోని 23వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 3వ పరిచ్ఛేదములో,-

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (3)లో,-

(ఎ) "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(బి) విశదీకరణ-IIలో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (4)లో,-

(ఎ) ఖండము (ఎ)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(బి) ఖండము (బి)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

3ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టపు 3ఏ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (2)లో,-

(1) "యాభై ఎనిమిది సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై ఒక సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(2) "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా అవి ఎక్కడ వచ్చిననూ, "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

2022లోని 1వ అధ్యాదేశము రద్దు.

4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2022 ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరములుగా విహితపరచినందుననూ మరియు ఆఖరు గ్రేడు సర్వీసు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరములుగా నిర్ణయించినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2014 (2014లోని 4వ చట్టము) ద్వారా 02-06-2014 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మొదలగు వారికి పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు పెంచుతూ 2014వ సంవత్సరములో ప్రధాన చట్టమును ఇంకనూ సవరించడమైనది.

2014లో ఉన్నట్టి జీవిత కాలముతో పోల్చినపుడు సగటు జీవిత కాలములో చెప్పుకొనదగిన మెరుగుదల ఉన్నందుననూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 2019లో ప్రాపంచిక సగటు జీవిత కాలము దాదాపు 73 సంవత్సరములుగా మరియు భారతీయ సగటు జీవిత కాలము 70 సంవత్సరములుగా ఉన్నందున, సాధారణ ఆరోగ్య పరిస్థితులు మెరుగైనవి.

సీనియర్ ఉద్యోగుల అనుభవము మరియు నైపుణ్యాన్ని వినియోగించుకొనుటకుగాను మరియు పెరిగిన జీవిత కాలమును, మెరుగుపడిన సాధారణ ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోనికి తీసుకొనుచూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 క్రిందకు వచ్చే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరి ప్రస్తుత పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరములకు పెంచవలెనని మరియు సదరు నిర్ణయమును 01-01-2022 నుండి అమలు చేయుటకు ప్రతిపాదించవలెనని పర్యాలోచించడమైనది. పై ప్రతిపాదనను అమలుపరచుటకుగాను ఈ అధ్యాదేశమును జారీచేయుట అవసరమైయున్నది.

బిల్లులోని 2వ ఖండము పై నిర్ణయాన్ని అమలుచేయాలని ఉద్దేశిస్తున్నది.

30-03-2021 నుండి అమలులోనికి వచ్చిన 2021లోని 3వ చట్టము ద్వారా, తెలంగాణా రాష్ట్రం 1984 చట్టములో (తెలంగాణాకు వర్తింపు) ఖండము 3ఏ (2)ను సవరించిన పర్యవసానంగా, బిల్లులోని 3వ ఖండము ఆవశ్యకమై ఉన్నది.

చట్టానికి అవసరమైన సవరణలు తక్షణమే వర్తింపులోకి రానట్లయితే, ప్రభుత్వ ఉద్యోగుల పదవీకాలం మరియు ఉద్యోగ విరమణ తేదీలు ప్రభావితమవుతాయనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తావనలోని విషయాంశముపై తక్షణ చర్య తీసుకోవలసిన అవసరమున్నది. గడచిన ఇటీవల కాలంలో కోవిడ్ ఆకస్మికంగా పెద్ద ఎత్తున వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మరియు రాష్ట్ర శాసనమండలి సమావేశములో లేనందుననూ, పైన తెలిపిన పరిస్థితులపై తక్షణ చర్య తీసుకోవలసిన అవసరమున్నది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 (1984లోని 23వ చట్టము)ను తగురీతిగా సవరించాలని నిర్ణయించడమైనది.

శాసనమండలి నిరవధికంగా వాయిదాపడి అప్పుడు సమావేశంలో లేనందుననూ, పై నిర్ణయాన్ని వెంటనే అమలుచేయాలని నిర్ణయించినందున, జనవరి 30, 2022వ తేదీన గవర్నరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 1వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు. ఇది జనవరి 31, 2022వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రచురింపబడినది.

సదరు అధ్యాదేశము స్థానములో ప్రవేశపెట్టబడిన బిల్లు పై నిర్ణయాన్ని అమలుచేయాలని ఉద్దేశిస్తున్నది.

బుగ్గన రాజేంద్రనాథ్

ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.